ఛత్రపతి శివాజీ యువతకు ఆదర్శం


పరకాల : వీహెచ్‌పీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ


పరకాల : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి


దామెరలో నివాళులర్పిస్తున్న నాయకులు


ధర్మసాగర్‌లో..

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఎల్కతుర్తి : ఛత్రపతి శివాజీ యువతకు ఆదర్శమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్, జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, నాయకులు గొల్లె మహేందర్, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు రాజేశ్వర్‌రావు, శివాజీ, వెంకటేష్ యాదవ్, కుడితాటి అనిత రాజు, సీఐ శ్రీనివాస్, ఎస్సై పరమేష్, జూపాక జడ్సన్, మోరె బాబురావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కదారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత శివాజీ : ఎమ్మెల్యే

పరకాల : ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిప్రదాతగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కొనియాడారు. ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజీపేటలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. తొలుత శివాజీ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ బైక్ ర్యాలీ

విశ్వహిందు పరిషత్ (వీహెచ్‌పీ) పట్టణ శాఖ ఆధ్వర్యంలో సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ రోడ్డులోని రామాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు గండ్ర శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ కౌన్సిలర్ ఆర్‌సీ.జయంత్‌లాల్, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి, నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, కాచం గురుప్రసాద్, మార్త భిక్షపతి, ఎర్రం రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలో ఆరె కుల సంఘం మండల కమిటీ అధ్యక్షుడు కుసుంబ దేవేందర్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మార్నేని మధుమతి హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. వెంకటాపూర్, ముల్కలగూడెం గ్రామాల్లోనూ శివాజీ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో నాయకులు మోరె సుబ్బారావు, సంతాజీ లక్ష్మణ్‌రావు, రాజు, నేతాజీ సురేష్ పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలో శివాజీ చిత్రపటానికి ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు హింగె బాబురావు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దుర్గనాల యోగేశ్వర్‌రావు, హింగె సురేందర్‌రావు, కిషన్‌రావు, రాజేశ్వర్‌రావు, సత్యనారాయణ, రవీందర్, బాగాని చందర్‌రావు, గైకోటి శ్రీను, హింగె నగేష్, మోకిడె సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రేంబో యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించగా గోనెల రాజు, మధు, మణికంఠ, ప్రణయ్ కుమార్, అలేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ (వేలేరు) : వేలేరు మండలంలోని వేలేరు, పీచర, శాలపల్లి గ్రామాల్లో ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి శోభాయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరిజె మల్లారావు, మరిజె నర్సింగరావు మాట్లాడారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చాడ సరిత, సర్పంచ్ మ్యాక రవీందర్, ఉపసర్పంచ్‌లు సద్దాం హుస్సేన్, రఘునాయకుల శ్రీధర్‌రెడ్డి, అన్నదాత మోరె రాజు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని వసంతాపూర్‌లో ఆరె సంఘం ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి సర్పంచ్ ముక్కెర అనూష పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మోకిడె బాబురావు, ఉపసర్పంచ్ మోకిడె మహేందర్, మాజీ సర్పంచ్ మల్లాజీ, ఆరె సంఘం నాయకులు సురవు భుజంగరావు, లడే మోహన్‌రావు, మోకిడె భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.


ఎల్కతుర్తి : శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

కమలాపూర్ : మండలంలోని కమలాపూర్, మర్రిపల్లిగూడెంతోపాటు పలు గ్రామాల్లో ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కమలాపూర్‌లో ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు శివాజీ విగ్రహానికి, మర్రిపల్లిగూడెంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. తొలుత కమలాపూర్‌లో ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జై శివాజీ, జై భవానీ అని నినదిస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ లాండిగె కల్యాణి లక్ష్మణ్‌రావు, సర్పంచ్‌లు కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, లడె గోపాల్‌రావు, చేలిక శ్రీనివాస్, ఇనుగాల కిరణ్మయి విజయ్, ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు, ఆరె కుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు రాములు, పీఏసీఎస్ డైరెక్టర్ భావని రాజేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి బాసిరి కృష్ణ, మాజీ జెడ్పీటీసీ వలిగె సాంబరావు, మాజీ సర్పంచ్ ఉపాసి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఛత్రపతి శివాజీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని శివాజీ ఉత్సవ కమిటీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని పోచమ్మ సెంటర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు బూర కిషోర్‌కుమార్, నర్సింహస్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వంగాల బుచ్చిరెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ మండల కార్యావహ విజయ్‌కుమార్, శంకర్, శివప్రసాద్, సుదర్శన్, వాసు, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, మధు, సాయిసేన్, పైడి అచార్య తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలో ఆరె కుల సంఘం మండల అధ్యక్షుడు లోకటి నగేష్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


కమలాపూర్ : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


ఆత్మకూరులో..


నడికూడ : నివాళులర్పిస్తున్న నాయకులు


శాయంపేట : పూలమాల వేస్తున్న సర్పంచ్

క్లుప్తంగా

నెమలి అప్పగింత



శాయంపేట : మండలంలోని సూర్యానాయక్ తండా మాజీ ఎంపీటీసీ రెడ్యానాయక్ తనకు లభించిన జాతీయ పక్షి నెమలిని సర్పంచ్ భూక్య రమేష్ సమక్షంలో అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రావుల మైసయ్య, బీట్ ఆఫీసర్ పోశాలుకు ఆదివారం అప్పగించారు. రెడ్యానాయక్‌ను అటవీ శాఖ అధికారులు, సర్పంచ్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తాను సాగు చేస్తున్న పోడు భూములోని పత్తి పంటల్లో నెమలి అస్వస్థతకు గురై కనిపించిందని చెప్పారు. నెమలిని హనుమకొండలోని వన విజ్ఞాన్ కేంద్రానికి తరలించి చికిత్స చేయిస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

నేడు బండి సంజయ్ రాక

కమలాపూర్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఈనెల 20న (సోమవారం) మండల కేంద్రానికి రానున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల కార్యకర్తల నడుమ జరిగిన గొడవలో జైలుకు వెళ్లి విడుదలై వచ్చిన బీజేపీ కార్యకర్తలను పరామర్శిస్తారని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసంలో మీడియా సమావేశంలో సంజయ్ పాల్గొంటారని తెలిపారు.

పరామర్శ



ఐనవోలు : రైతుబంధు మండల కోఆర్డినేటర్ మజ్జిగ జైపాల్‌ని అతడి తండ్రి వెంకటనర్సు ఇటీవల మృతి చెందిన క్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదివారం పరామర్శించారు. తొలుత వెంకటనర్సు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, నాయకులు చందర్‌రావు, శంకర్‌రెడ్డి, ఉస్మాన్ అలీ, రాజశేఖర్, కొంరయ్య, మధు, సురేష్, రాజు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు..

దామెర : మండలంలోని దుర్గంపేట్ గ్రామానికి చెందిన మోతె సంతోష్, చిల్లా సంపత్ ఇటీవల రోడ్డు ప్రమదంలో మృతి చెందగా వారి కుటుంబాలను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. తొలుత మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక



కమలాపూర్ : మండలంలోని అంబాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ కమిటీ అధ్యక్షుడిగా అంకతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా జేరిపోతుల వినయ్, ప్రధాన కార్యదర్శిగా బోళ్ల విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గోల్కొండ దిలీప్, ఉపాధ్యక్షుడిగా రాసపెల్లి అనిల్‌లను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు గుండవు చరణ్‌పటేల్ తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దేశిని ఐలయ్యగౌడ్, నాయకులు సీహెచ్.లక్ష్మీనారాయణ, హనుమాన్ ప్రసాద్, మనీష్, కెత్తె విజేందర్, శివ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో 20 గొర్రెలు మృత్యువాత

మడికొండ: రోడ్డు ప్రమాదంలో 20 గొర్రెలు మృతి చెందిన ఘటన కాజీపేట మండలం రాంపూర్‌లో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కన్నెబోయిన సంపత్‌కు చెందిన గొర్రెలను మేతకు తరలిస్తుండగా ఔటరింగ్ రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టింది. గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. కాగా, సంఘటన స్థలాన్ని చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ధర్మసాగర్ పోలీసులు తెలిపారు.

ధరణి పోర్టల్‌తో రైతులకు కష్టాలు


సమావేశంలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

శాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు తీరని కష్టాలు తెచ్చిపెట్టిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జీ చందుపట్ల కీర్తిరెడ్డి తెలిపారు. మండలంలోని గట్లకనపర్తి గ్రామంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జీ గంగుల రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి కీర్తిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ 2014లో అధికారం చేపట్టాక మహిళల ఆత్మగౌరం కాపాడేలా స్వచ్ఛభారత్ పేరుతో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి మంజూరు చేసిందని గుర్తుచేశారు. పేద కుటుంబాలకు 'ఉజ్వల యోజన' పేరుతో గ్యాస్ కనెక్షన్, ఆడపిల్లల కోసం 'సూకన్య యోజన', రైతులకు ఏటా రూ.6 వేలు సాయం అమలు చేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు సరైన గుణపాఠం చెప్పాలని కోరారు. అనంతరం ఛత్రపతి శివాజీ శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు తాటికొండ రవికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్‌రెడ్డి, నాయకులు శివ, సాగర్, కృష్ణస్వామి, సుమన్, కరుణాకర్, సాంబయ్య తదిరతులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో ఇళ్లు పోకుండా చూడాలి


నిరసన తెలుపుతున్న బాధితులు

ఆత్మకూరు : మండలంలోని కామారం గ్రామంలో చేపట్టిన రోడ్డు వెడల్పులో తమ ఇళ్లు పోకుండా చూడాలని కోరుతూ బాధితులు రోడ్డుపై ఆదివారం బైఠాయించి ఆందోళన చేశారు. నోటీసులు ఇవ్వకుండానే రోడ్డును 50 ఫీట్లకు విస్తరిస్తున్నారని వాపోయారు. రోడ్డు విస్తరణ పనులను 40 ఫీట్లకు కుదించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని కోరారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- ప్రముఖ సినీ గేయ రచయిత శ్రీనివాస్


సంగీత విభావరిలో మాట్లాడుతున్న శ్రీనివాస్

దామెర : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ సినీ గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం రాత్రి నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆకాంక్షించారు. కులవృత్తులపై శ్రీనివాస్ పాడిన పాటకు సభికుల నుంచి హర్షధ్వానాలు వెల్లువెత్తాయి. తెలంగాణ ఉద్యమ గాయకులు గిద్దె రాంనర్సయ్య, ధార దేవేందర్, ఇనుగుర్తి మధు, గొలుసుల రంజిత్, బక్కి యాదయ్య, అంతడుపుల శారద, మైదం జ్యోత్స్న పాటలు, మిమిక్రి రాజు, సుమన్ శివాణి, శ్రావ్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, రెడ్‌క్రాస్ చైర్మన్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, శ్రీరాం ఫౌండేషన్ చైర్మన్, దామెర సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి మాట్లాడారు. తొలుత జిల్లా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.20 వేలు ఉప్పల్, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు పరకాల జట్లు అందుకున్నాయి. విజేతలకు నగదు బహుమతితోపాటు ట్రోఫీ, మెడల్స్‌ను ఫౌండేషన్ చైర్మన్ శ్రీరాంరెడ్డి, జెడ్పీటీసీ గరిగె కల్పన కృష్ణమూర్తి అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ రతన్‌కుమార్, వార్డు సభ్యులు వేల్పుల రజేకుమార్, సంపత్, రమేష్, రాజు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

హరహర మహాదేవ.. శంభో శంకర


ఎల్కతుర్తి : సింగరాయ విశ్వేశ్వరాలయంలో అగ్ని గుండాల్లో నడుస్తున్న భక్తులు


శాయంపేట : శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలోని అగ్నిగుండాల్లో నడుస్తున్న భక్తులు


ధర్మసాగర్ : పెద్దపట్నం వేస్తున్న ఒగ్గు పూజారులు

ఎల్కతుర్తి : మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని మండలంలోని సూరారం శివారులోని సింగరాయ విశ్వేశ్వరాలయంలో గణేష్ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. భక్తులు రాత్రి జాగారం చేసి అగ్నిగుండాల్లో పాల్గొన్నారు. 'హరహర మహాదేవ.. శంభో శంకర' అంటూ నిప్పులపై నడిచి భక్తిని చాటారు. మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి శివాలయంలో అన్నపూజ నిర్వహించారు. నెయ్యి, తేనె, పెరుగన్నం కలిపిన నైవేద్యంతో విఘ్నేశ్వరుడి రూపంలో శివలింగాన్ని అలంకరించారు. అర్చకులు ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, అన్నపూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిరంజన్‌రెడ్డి, అర్చకులు నందనం రవిశర్మ, నందనం రోహిత్‌శర్మ, మణిశర్మ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని రాజరాజేశ్వరాలయంలో ఆదివారం రాత్రి అగ్నిగుండాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. అర్చకుడు అనుదీప శర్మ అర్చనలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

గట్టు మల్లన్నకు పెద్దపట్నం

ధర్మసాగర్ (వేలేరు) : మండలంలోని మల్లికుదుర్ల శివారులోని శ్రీ గట్టు మల్లికార్జునస్వామి ఆలయంలో ఒగ్గు పూజారులు పెద్దపట్నం కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఒగ్గు పూజారుల సమక్షంలో స్వామివారి కళ్యాణం అనంతరం రాత్రి 12 గంటల నుంచి పెద్దపట్నం తెల్లవారుజాము వరకు కొనసాగింది. అర్చకులు స్వామి వారి విగ్రహాలను తీసుకొచ్చి పట్నం వద్ద పూజలు చేశారు. స్వామివారు పట్నం దాటిన తర్వాత భక్తులు మల్లన్నను దర్శించుకున్నారు.

తల్లిదండ్రులకు సేవ చేయడం అదృష్టం

- మంత్రి కొప్పుల ఈశ్వర్


విగ్రహాలను ఆవిష్కరిస్తున్న మంత్రి ఈశ్వర్, ఎమ్మెల్యే సతీష్‌కుమార్

భీమదేవరపల్లి : తల్లిదండ్రులకు సేవ చేయడం అదృష్టమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన జన్నారపు హన్మయ్య-కమల దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు తమ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌తో కలిసి మంత్రి ఈశ్వర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడారు. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్లు తెలిపారు. జెడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సాగునీటి ప్రాజెక్ట్‌లకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, జెడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్ ఎర్రబల్లి కళావతి తిరుపతిరావు, జన్నారపు కమల-హన్మయ్య దంపతుల కుమారులు తిరుపతి, శ్రీక్రిష్ణ, రాజు, గిరి, కూతుర్లు జయ, శారద, ఉష తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంహెచ్ వార్డెన్లను సస్పెండ్ చేయాలి

పరకాల : విధులకు సక్రమంగా హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరకాల సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టళ్ల (ఎస్‌ఎంహెచ్) వార్డెన్లను సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్‌ఎం బాలుర, బాలికల హాస్టళ్లను ఆ సంఘం నాయకులు ఆదివారం సందర్శించి సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడారు. హాస్టళ్ల ఆవరణలో పందులు సంచరిస్తున్నా పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని తెలిపారు. రెండు హాస్టళ్లకూ వాచ్‌మెన్ లేకపోవడంతో విద్యార్థులకు రక్షణ కరువైందన్నారు. వార్డెన్లు విధులకు సక్రమంగా రావడం లేదని చెప్పారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న శ్రీకాంత్

సితార్ విద్వాంసుడు జనార్దన్‌కు అవార్డు

విద్యారణ్యపురి : ప్రముఖ సితార్ విద్వాంసుడు గుమ్మడి జనార్దన్‌కు హనుమకొండకు చెందిన వేదాంతం నరహరచార్య-కాంతమ్మ స్మారక అవార్డును వేదాంతం లక్ష్మమ్మ, శ్రీదేవి, కృష్ణమాచార్య, జయశ్రీ అందజేశారు. హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ రజోత్సవాల ముగింపు సభలో శనివారం రాత్రి అందజేశారు. అవార్డు కింద రూ.10 వేల నగదు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర చలనచిత్ర రంగస్థల అభివృద్ధి కమిటీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, సహృదయ సంస్థ అధ్యక్షుడు గిరిజా మనోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం


పరకాల : పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పరకాల : ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. 6వ వార్డులోని రాజీపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల అవసరాలు తీర్చేలా అభివృద్ధి పనులు చేపట్టడంలో రాజీ ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించడంలో చొరవ చూపుతోందని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నిధులు మంజూరు చేయించడంలో ముందుంటానని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ విజయపాల్‌రెడ్డి, మాదారం పీఎసీఎస్ చైర్మన్ లింగమూర్తి, కౌన్సిలర్ దామెర మొగిలి, బండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండలంలోని సీతారాంపూర్‌లో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ, మెటల్ రోడ్డులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్లను త్వరగా నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకిర్‌అలీ, దళితబంధు చైర్మన్ కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము, సర్పంచ్ తుత్తురు శ్రీనివాస్, నాయకులు దామెరుప్పుల శంకర్, దాడి మల్లయ్య, మల్లయ్య, దుబాసి అనిల్ పాల్గొన్నారు.

సినీ నటుడు తారకరత్నకు నివాళి


నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఆత్మకూరు : సినీ నటుడు, టీడీపీ నేత నందమూరి తారకరత్నకు మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకుడు కందుకూరి నరేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. తారకరత్న చిత్రపటానికి పూలమాల వేసి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఆ పార్టీ వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ నాయకులు నల్ల రవి, కొంగర ప్రభాకర్, మొక్కిరాల జనార్ధన్‌రావు, పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.